# అందమైన ముసుగు

## "విపంచి"

ఆ రోజు వుదయమే శ్రీమన్నారాయణ వూళ్ళోకి దిగాడు– భార్య త్రినేశ్వరిని పుట్టింట్లో విడిచిపెట్టి

బస్సు దిగగానే ముందుగా జేబులు తడుముకున్నాడు. అయిదు రూపాయిల చిల్లర – జేబులో వున్నదంతా కలిపి

'బహుశా రేపు మధ్యాహ్నం వరకూ తను ఖర్చు పెట్టాల్సింది అదే' రేపు జీతం వస్తుంది ఇవ్వాళొక్క రోజుకి ఈ డబ్బులు సరిపెట్టుకోలేనా?" అలా అనుకొనే సరికి శ్రీమన్నారాయణ మనసు ఎంతో తేలికైనట్లయ్యింది

హుషారుగా ఈల వచ్చింది శ్రీమన్నారాయణ నోటి వెంబడి అప్రయత్నంగానే

అయితే –

*   *   *   *   *

లంచ్‌టైమ్–

ఆఫీసుకి దగ్గర్లో వున్న హోటల్లో సుష్టుగా ఫలహారం చేసి అలవాటు ప్రకారం జర్దాకిళ్ళీ బిగించి ఎంతో విశ్రాంతిగా సిగరెట్ వెలిగించు కొన్నాడు శ్రీమన్నారాయణ

కూనిరాగం తీస్తున్నాడు 'బరఖారాణి '

–ముఖేష్ పాటలంటే ప్రాణమిచ్చేస్తాడు శ్రీమన్నారాయణ

రఫీ గొంతులో ఎంతో మాధుర్యముంటుంది కాని ఆతియ్యదనం వేసవి కాలపు సాయంత్రం వీచే చలిగాలిలా ఆహ్లాదంగా వుంటుంది

ముఖేష్ పాటలు కొన్ని (కొన్నేమిటి, చాలా మటుకు) బాగా మబ్బు పట్టేసి గుబులు గుబులుగా వున్న ఓ మధ్యాహ్నం మోడు బారిపోయిన చెట్టుపై కూర్చుని ఒంటరి కోయిల చేసే ఆర్తనాదంలా వుంటుంది

ముఖ్యంగా ముఖేష్ కంఠంలోని విషాదపు జీర హృదయాన్ని అలా నులిమేస్తుంది

ఇప్పటికి నవ్వొస్తుంటుంది శ్రీమన్నారాయణకి ఓ విషయం.

ముఖేష్ పాటలంటే అతనికెంత పిచ్చంటే– పెళ్ళిలో అలకపాన్పు మీద ముఖేష్ పాటల కేసెట్స్‌తో వున్న టేప్‌రికార్డర్ అడిగాడు త్రినేశ్వరికి వొళ్ళు మండి పోయింది ఇంట్లో ఏ చిన్న గొడవ జరిగినా అది గుర్తుచేసి దెప్పుతుంది–

'ఏంటోయ్ తిరిగ్గా కూనిరాగాలు తీస్తూ కూర్చున్నావు?" అదే హోటల్‌కి టిఫిన్ కొచ్చిన శ్రీమన్నారాయణ సహోద్యోగి సుబ్బారావు పలకరించాడు

బదులుగా మందహాసం చేసాడు శ్రీమన్నారాయణ

పిచ్చాపాటిలో పడ్డారిద్దరూ

గోదావరి వరదల దగ్గర్నుంచి గూర్ఖాలాండ్ వుద్యమం వరకూ చాలా సీరియస్‌గా మాట్లాడేసుకున్నారు

అప్పుడు అన్నాడు సుబ్బారావు రాత్రి ఓ చెత్త సిన్మాకెళ్ళాను' తల వాచి పోయిందనుకో– మా ఆవిడ రాజ్‌కపూర్, రాజ్‌కపూర్ అంటే తీసుకెళ్ళాను చెత్త!"

"ఏం సిన్మా ఏమిటి?'

చాలా మామూలుగా అడిగిన శ్రీమన్నారాయణ సుబ్బారావు చెప్పిన సిన్మా పేరు విని వులిక్కి పడ్డాడు

"ఏమిటి?" నమ్మలేక రెట్టించాడు

'అవును – మేరానామ్ జోకర్ కెళ్ళాను'

'మేరానామ్ జోకర్' గొణుక్కున్నాడు శ్రీమన్నారాయణ

"ఎందులో ?'

చిత్ర మందిర్‌లో' చెప్పేసి, ఆఫీసు కెళ్ళి పోయాడు సుబ్బారావు

శ్రీమన్నారాయణ కళ్ళముందు రంగులరాట్నంలా 'మేరానామ్ జోకర్' సిన్మారీళ్ళు గిర్రున తిరిగాయి

అద్భుత మైన ప్రేమకథ –'

హృదయాలని కదిలించి, నయనాల్లో జలధారలు ప్రవహింప జేసే క్లాసిక్ ట్రాజెడీ''

కామెడీ, ట్రాజడీ రెండు సమపాళ్ళల్లో వున్న చక్కటి చిత్రం'

నవ్వు ఎంత తెప్పించాడో, రాజ్‌కపూర్ అంతకంటే ఎక్కువగా ఏడుపు రప్పించాడు.

కె ఎ అబ్బాస్ వ్రాసిన మాస్టర్ పీస్'

ముఖ్యంగా తనకి ప్రాణమైన ముఖేష్ పాటలు

కహతాహై జోకర్, సారాజమానా

జీనా యహా, మరనా యహా

అరే భాయ్, జరా దేఖ్ ఛలో

"జానె కహా?! గయె వొదిన్ ."

'జానేకహా " పాటని చాలా అద్భుతంగా చిత్రీకరించాడు రాజ్‌కపూర్

"నీనగరంలో ఇప్పటి వరకూ ఉదయం కూడా చీకటి రాత్రే' (అపనీ నగర్‌మె ఆజ్‌కల్ దిన్‌భీ అంధేరి రాత్‌హై) అని ఆజోకర్ బొమ్మతో అనటం, ఆ బొమ్మ చుట్టూ సాలెగూడు అల్లుకు పోయి వుండటం ఒక్కొక్క జ్ఞాపకాన్ని త్రవ్వుకుని హీరో బాధపడుతుంటే

ఉద్వేగాన్ని, ఆ దుఃఖాన్ని ఆపుకోలేక తను బిగ్గరగా ఏడ్చేసాడు హాల్లో – మొదటి సారిగా ఆసిన్మా చూసినప్పుడు

'ఏడుస్తూ వస్తాం, ఏడ్పిస్తూ వెళ్ళిపోతాం" "జ్ఞాపకాలు నిన్ను మర్చిపోయాయి.... " పాటల్లో ఎంత అర్థం?

హిందీ పాటల్లో లాలిత్యమైన ఉదాత్తతకి ప్రతీకలు మేరానామ్ జోకర్ సిన్మా పాటలు'

ఆ సిన్మా చూసి, చాలా కాలమైంది

'ఏమైనాసరే, ఇప్పుడు తను చూడాలా చిత్రాన్ని!" దృఢనిర్ణయంతో శ్రీమన్నారాయణ మనసు బలపడింది.

"తల్లి చనిపోయి ప్రక్కన సర్కస్ గుడారంలో వుంటే, తప్పనిసరిగా ప్రేక్షకుల్ని నవ్వించాల్సి వచ్చినపుడు. .. ఓ ప్లాస్టిక్ స్ట్రా లాంటి దాంట్లో నుంచి నీళ్ళు తెప్పిస్తూ, బిగ్గరగా ఏడుస్తాడు హీరో – జనం నవ్వుతారు

ఆ సన్నివేశానికి స్పందించకుండా ఏ హృదయం వుండగలదు?'

మధ్యాహ్నం ఆఫీసుకి సెలవు పెట్టి, మ్యాట్నీకెళ్ళిపోవాలన్నంత ఉధృతమైన కోరిక కలిగింది శ్రీమన్నారాయణకి జేబులు చూసాడు.

అప్పుడు తెలిసిందతనికి – తన దగ్గర రెండు రూపాయిలు చిల్లర తప్ప మరేమి లేదు ప్రొద్దున్న ఓ సిగరెట్ ప్యాకెట్ కొనేసాడు.

కుర్చీకి వెళ్ళడానికి కూడా సరిపోవు!

బొటా బొటిగా బెంచి టిక్కెట్టుకి మాత్రమే సరిపోయే డబ్బులు'

మనసు పీకేసింది శ్రీమన్నారాయణకి "బెంచీకి వెళ్ళడమంటే. ఛీ!" అదో రకంగా అన్పించింది

బెంచి క్లాసుకి వెళ్ళి, పదమూడేళ్ళ పైగానే అవుతుంది

సుబ్బారావుని అడిగాడు 'ఓ అయిదుంటే సర్దు గురూ!"

'సారీ నారాయణ – నిల్ బాలెన్స్!" చెప్పాడు సుబ్బారావు

శ్రీమన్నారాయణ మరో ఇద్దరు ముగ్గుర్ని అడిగాడు

నెల ఆఖరిరోజు కావటంతో ఎవరూ అప్పిచ్చే స్థితిలో లేరు

అయితే శ్రీమన్నారాయణ చేసిన ఒకే ఒక్క పొరబాటు ఏమిటంటే – రూపాయి అడిగితే బావుండదని అయిదు, పది అడిగాడు

రూపాయి అడిగుంటే బహుశా అతనికి వచ్చివుండేది'

జీవితంలో అంత బాధ మరెన్నడూ అనుభవించి వుండడు శ్రీమన్నారాయణ

తను అభిమానించే చిత్రాన్ని చూడక పోవటం –పైగా ఆఖరు రోజు'

పదేళ్ళ తర్వాత వచ్చింది

ఇప్పుడు వెళ్ళిపోతే మరో పది పదిహేనేళ్ళకి గాని రాదు'

ఒక్క రూపాయి–

తనకి కావల్సింది ఒకే ఒక్క రూపాయి–

ఎలా??

ఆఫీసు నుంచి వచ్చిన తర్వాత ఇల్లంతా తెగ




వెతికేసాడు – పాత దినపత్రికలు గాని, పుస్తకాలు గాని వుంటాయేమో నని.

ఊరెళ్ళే ముందే అవన్నీ అమ్మేసింది త్రినేశ్వరి.

సోపు డబ్బాలు – అన్నీ ఖాళీ!

తనకి సిన్మా యింత పిచ్చిగా ఎందుకు మారి పోయిందో అర్థం కావటం లేదు శ్రీమన్నారాయణకి.

అదో ఆనందం – జీవితాన్ని చూస్తున్న అనుభూతి కలుగుతుంది కొన్ని చిత్రాలు చూస్తుంటే.

అల్లూరి సీతారామరాజు, దేవదాసు, మల్లీశ్వరి, మిస్సమ్మ .... కొన్ని కొన్ని చిత్రాలను వదులు కోలేడు శ్రీమన్నారాయణ. ఎప్పుడొచ్చినా, ఎన్నిసార్లయినా చూస్తూనే వుంటాడు.

విషాదం.... ఆర్ద్రత.... హాస్యం.... వేటిని యిష్టపడ్తాడో, అవన్నీ వున్న చిత్రం మేరానామ్ జోకర్!

చూస్తుంటే తన చిన్న తనానే చనిపోయిన తల్లి గుర్తొచ్చి ఏడుపొస్తుంది.

ఏనాడో దూరమై పోయిన ప్రియురాలు .... అలా కళ్ళముందు మెదిలి, కళ్ళని నీటితడిచేత మెరిపిస్తుంది.

అలా అందులో లీనమై పోవటం శ్రీమన్నారాయణ కిష్టం!

చాలా సేపు ఆలోచించిన తర్వాత చివరికి తెగించాడు శ్రీమన్నారాయణ.

'బెంచిక్లాసులో కూర్చుని అయినా చూసెయ్యాలి!"

ఆరూపది నిమిషాలకల్లా చిత్ర మందిర్ దగ్గ రున్నాడు.

★ ★ ★ ★ ★

అప్పటికే టిక్కెట్లు యిచ్చేస్తున్నారు. జనం నెమ్మదిగా లోపలికెళ్తున్నారు.

బెంచి క్లాసు బుకింగ్ కౌంటర్ వైపు నడవ బోతుండగా, సదాశివరావుని చూసాడు శ్రీమన్నారాయణ.

చూసిన వెంటనే అతని మొహం పాలిపోయింది – పౌడరెక్కువ రాసుకొన్నట్లు తెల్లగా.

సదాశివరావు శ్రీమన్నారాయణ వుండే వీధిలోనే వుంటున్నాడు. ఎందులోనో వుద్యోగి – పెద్దమనిషి!


తనిలా బెంచీటిక్కెట్టు తీయటం అతను చూస్తే, ఇంకేమన్నా వుందా? ఎంత అప్రతిష్ఠ!?

'సిన్మాకి వచ్చాడేమో – చచ్చానుపో!' అని శ్రీమన్నారాయణ అనుకుంటుంటే సదాశివరావు పలకరించాడు.

"హలో గుడీవినింగ్! సిన్మాకా?" నవ్వాడు సదాశివరావు.

అతని నవ్వులో అస్పష్టంగా హేళన జీర.....

"సిన్మా.... అబ్బే .... లేదు.... ఊరికే ఏం తోచక యిలా వచ్చాను. జస్ట్.... స్టిల్స్ చూద్దామని" నసిగింది శ్రీమన్నారాయణ గొంతు.



జ్యోతిర్లింగ దేవాలయము

# త్రయంబకేశ్వర్

మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా నాసిక్ నుంచి 30 కి. మీ దూరంలో గల త్రయంబకేశ్వర్ భారతదేశ పుణ్యక్షేత్రములలో పవిత్రమైన ఇది యొక క్షేత్రము ఇచ్చుటనే గోదావరి పుట్టినది. భారతదేశ ద్వాదశ జ్యోతిర్లింగములలోని శ్రీ త్రయంబకేశ్వర జ్యోతిర్లింగము ఇచ్చుట కలదు ఈ పుణ్యక్షేత్రము చుట్టూ పర్వతముల సమూహము కలదు

## గోదావరి పుట్టుక

ద్వీపకల్ప నదులలో ఒకటి అయిన గోదావరి పడమటి కనుమల యందు పుట్టి తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతములో కలియుచున్నది గోదావరి దక్షిణ భారతదేశంలోని నదులలో కెల్ల మిక్కిలి పొడవైనది దీని పొడవు 14065 కి మీ గోదావరి ఉపనదులలో వార్ధా, ప్రాణహిత, శబరి, ఇంద్రావతి, పైన్‌గంగ, మంజీర ముఖ్యమైనవి ఇచ్చుట గోదావరి బ్రహ్మగిరి కొండలు యందు పుట్టినది దాదాపు క్రింది నించి బ్రహ్మగిరికి 500 మెట్లు ఉన్నవి గౌతమ మహర్షి ఘోరతపస్సు ఇచ్చుటనే చేసినాడు తప్పస్సుకు శివుడుప్రత్యక్షమైనాడు గౌతముడు తపస్సు వల్ల శివునిచే గోదావరి అయినది గుప్త గోదావరి ఇచ్చుటగుప్తంగా వుండి సన్నటి ధారచే ప్రవహించుచున్నది దాదావు కొండ ఎత్తు 1500 అడుగులు వుంటుంది. ప్రకృతి కొండ చుట్టూ ఆకర్షనీయంగా, ఆహ్లాదంగా చూడ ముచ్చటగా వుంటుంది ఇచ్చుట నీరు తీయగా వుంటుంది

## శ్రీ త్రయంబకేశ్వర జ్యోతిర్లింగము

ఈ జ్యోతిర్లింగ మందిరము పురాతనమైన శిల్పకళతో శోభాయమానంగా ఉంటుంది ప్రతి దినము భక్తజనసందోహము వారానికి ఒకసారి దేవుణ్ని ప్రత్యేకంగా అలంకరించుతారు ఇచ్చుటనే సమీపంలో మరియొక శివుని మందిరము ఉన్నది. ఇది అంతయు శివక్షేత్రము. సమీపంలో 200 మెట్లు గల చిన్నకొండ కలదు దీనిని శ్రీధత్ మందిరము అందురు కొండ మీదనే ప్రసిద్ధి చెందిన శ్రీ నీలాంభిదేవి మందిరము కలదు ఇది ముఖ్యమైన టూరిస్ట్ కేంద్రాలలో ఒకటి భక్తులకు ప్రభుత్వ, ప్రవేట్ సంస్థల లాడ్జింగ్‌లు కలవు నాసిక్ నుంచి ప్రతిదినము గంట గంటకు ప్రత్యేక బస్సులు కలవు



గుడిలోని జ్యోతిర్లింగము

ఫోటోలు, వ్యాసం :
ఆలమూరి త్రివిక్రమరావు

# అందమైన ముసుగు

"ఐసి!" స్టయిల్‌గా సిగరెట్ వెలిగించుకొంటూ అన్నాడు సదాశివరావు.

'పీడా త్వరగా వదిలితే, బావుణ్ననిపించింది శ్రీమన్నారాయణకి

మరి మీరు . ..?" అన్నాడు శ్రీమన్నారాయణ నోరు పెగల్చుకొని

"ఓ మిత్రుడి గురించి ఎదురు చూస్తున్నాను" చెప్పాడు సదాశివరావు

ఇద్దరూ బాతాఖానీలో కాలాన్ని ఖూనీ చెయ్య సాగారు

"రండి, టీ తీసుకొందాం" అన్నాడు శ్రీమన్నారాయణ మనసులో మొహమాట పడుతూనే, మర్యాదకి బావుండదని

చిత్రమందిర్ క్యాంటీన్‌లో చెరొప్లేట్ అరటి కాయ బజ్జీలు తిని, టీ త్రాగారు.

బిల్లు చెల్లించడానికి ఇద్దరూ పోటీ పడ్డారు– మర్యాదకి నేనంటే నేనని

చివరికి సదాశివరావు నెగ్గి, బిల్లు చెల్లించాడు

శ్రీమన్నారాయణ దారుణమైన నిస్సహాయ స్థితిలో వున్నాడు– అవతల సిన్మా ప్రారంభమై పోయింది

సదాశివరావు పక్కనుండగా, తను బెంచి కెళ్ళలేడు! "వీడి ఫ్రెండ్ గురించి వీడి వెయిటింగ్ తగలడ!" కసిదీరా తిట్టుకున్నా, మనసుకి తృప్తి కలగలేదు

నేను వెళ్తానిక మరింటికి ' పదినిమిషాల తర్వాత సదాశివరావుని వదల్చుకుని, యింటి మొహం పట్టాడు శ్రీమన్నారాయణ.

సదాశివరావు అలాగే వుండిపోయాడు

"వెధవ! ఆ సదాశివరావుగాడు కన్పడక పోతే, తను హాయిగా సిన్మా చూసేవాడు

ఏనాడు బాల్కనీకి తప్ప, మరో క్లాసుకి వెళ్ళని తనని బెంచిక్లాసులో ఎవరైనా చూసారంటే ఎంత నామోషి?

ఈ అభిమానానికి ఎందుకింత మొహమాటం?! మధ్య తరగతి మర్యాద – మొహమాటం – అభిమానం వీటన్నింటి బురఖా వెనకా తన కోర్కెని సమాధి చేసుకొన్నాడు!" అనుకునే సరికి భరించలేని బాధ శ్రీమన్నారాయణలో

తన కిష్టమైన సిన్మాని లోక్లాస్ టికెట్‌లో చూడటానికి అడ్డు పడే ఆత్మాభిమానాన్ని అతను తల్చుకుని బాధపడుతున్న వేళ–

సరిగ్గా అదే సమయానికి –

"వెధవ! సమయానికి సైంధవుడిలా తగిలాడు. ఎప్పట్నుంచో చూద్దామనుకొని చివరకినాడు బొటాబొటీగా బెంచికి డబ్బు లేసుకొని వస్తే, అవి కాస్తా మర్యాదకి బిల్లుకి అర్పణం అయిపోయాయి!" తిట్టుకుంటున్నాడు సదాశివరావు □